నమస్తే తెలంగాణ
ఖమ్మం
3 | ఖమ్మం, బుధవారం 8 మే 2024 | KHAMMAM

ఒట్లు వేసి మభ్యపెడుతున్న రేవంత్‌రెడ్డి

భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

చర్ల, మే 7 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక కేసీఆర్‌ను తిడుతూ.. దేవుళ్లపై ఒట్లు వేసి ప్రజలను మభ్యపెట్టడమే పనిగా పెట్టుకున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు దుయ్యబట్టారు. మంగళవారం చర్లలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే ఓటు ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారన్నారు. రేవంత్ సభలకు జనం రావడం లేదంటే కాంగ్రెస్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన రోడ్ షోలకు విశేష స్పందన వస్తోందని, ఆయనకు నీరాజనాలు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. జిల్లా మంత్రులు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని, ఇలాంటి వారు ప్రజలకు ఏం సేవలందిస్తారని రేగా ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సోయం రాజారావు, ఎంపీపీ గీద కోదండరామయ్య, సమన్వయ కమిటీ సభ్యుడు దొడ్డి తాతారావు, సీనియర్ నాయకుడు అజీజ్, చింతా నాగబాబు, ఇరసవడ్ల రాము, కాకి అనిల్, సోయం కృష్ణవేణి, బీరబోయిన జయమ్మ, పోలూరి సుజాత, సీతాపతిరాజు, ముమ్మనేని అరవింద్ తదితరులు పాల్గొన్నారు

మరోసారి 'నామా'ను ఆశీర్వదించాలి

ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, మే 7 : మన జిల్లా సమస్యలు పరిష్కారం కావాలన్నా.. మన రాష్ట్రం తరపున ప్రతినిధిగా పార్లమెంట్‌లో గొంతుక వినిపించాలన్నా ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నామా నాగేశ్వరరావును ఆశీర్వదించాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏదులాపురం, ముత్తగూడెం, ఆరె కోడు, కాచిరాజుగూడెం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లిన కందాల తొలుత కూలీల సమస్యలు, ఎండ తీవ్రత, పనివేళలు తదితర విషయాలపై ఆరా తీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పాలేరు పరిస్థితి ఎలా ఉంది? ప్రస్తుతం ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కందాల మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తెలంగాణ ఒక్కటే ఎజెండా కాదని, వారి మాటలు నమ్మితే మరింత గోస పడుతామన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాలేరు ప్రజలు మరోసారి ప్రలోభాలకు గురి కావొద్దని ప్రత్యేకంగా ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్‌తోపాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ములకలపల్లి, మే 7 : కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో వెంకమ్మ చెరువు వద్ద ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడారు. వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను తీరొక్క విధంగా మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నదన్నారు. వారి మాటలు నమ్మకుండా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుంజా నాగమణి, పామర్తి వెంకటేశ్వరరావు, పాలకుర్తి ప్రసాద్, దుర్గాప్రసాద్, రాజారావు, కొమరయ్య, పుష్పాల చందర్‌రావు, సున్నం బాబురావు, తాటి ప్రవీణ్, గోపి, కుంజా రాంబాబు, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

నామా విజయమే లక్ష్యంగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే సండ్ర దిశానిర్దేశం

సత్తుపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి టౌన్, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు బూత్ లెవల్‌లో విస్తృత ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులు, బూత్‌ల పరిధిలోని నాయకులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సండ్ర మాట్లాడారు. సత్తుపల్లిలో ఎంపీ అభ్యర్థి నామా పర్యటనను విజయవంతం చేసేలా వార్డుల్లో సమీక్ష నిర్వహించాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రచారం చేయాలన్నారు. హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ తీరును ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ వేములపల్లి మధు, బీఆర్ఎస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, కోఆప్షన్ సభ్యుడు బాషా, చల్లగుళ్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

సదాశివునిపాలెంలో...

ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం సదాశివునిపాలెం గ్రామ నాయకులతో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఎంపీ నామా గెలుపు కోసం అవిశ్రాంతంగా కృషి చేయాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి గడపగడపకూ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

మోసాల కాంగ్రెస్‌ను ఓడించాలి

జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

బోనకల్లు, మే 7 : అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణకు నోచుకోని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. మంగళవారం బోనకల్లు, చిరునోముల గ్రామాల్లో మండల నాయకులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్ద విస్తృత ప్రచారం చేశారు. సమూనా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. పెన్షన్‌దారులకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 వేల పెన్షన్‌ను ఈ ప్రభుత్వం ఇస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రూ.4 వేల హామీ మాత్రం అమలుకు నోచుకోలేదన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బోనకల్లు గ్రామాభివృద్ధి ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మూడోసారి పార్లమెంట్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, నాయకులు వేమూరి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, నాయకులు గుండపనేని సుధాకర్‌రావు, తేళ్లూరి రమేశ్, మోర్ల నరసింహారావు, తెలుకులపల్లి సాంబయ్య, మంద హైమావతి, సాదినేని శ్రీనివాసరావు, కాకాని శ్రీనివాసరావు, కొనకంచి నాగరాజు, రేగళ్ల వీరయ్య, జెర్రిపోతుల రవీంద్ర, కృష్ణ, రవి, మామిడాల సతీశ్, చాపలమడుగు నాగరాజు, చాపలమడుగు నాగేశ్వరరావు, పిళ్లెం గోపి, నిమ్మతోట దిలీప్, కోట శ్రీనివాసరావు, గరిపాకుల నాగరాజు పాల్గొన్నారు.

నేనూ కార్మికుడినే.. ఆదరించండి

- సింగరేణి ప్రైవేట్‌పరం కాకూడదు..
- ఇన్‌కం ట్యాక్స్ రద్దు కోసం కృషిచేస్తా..
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు
- కార్మికప్రాంతంలో ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్మికులతో మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

కొత్తగూడెం సింగరేణి, మే 7 : జెన్కో సీఎల్ కార్మికుడిగా పని చేశానని, జేపీఏగా ఉద్యోగోన్నతి వచ్చినప్పటికీ వదిలేసి ప్రజాసేవ చేస్తున్నానని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని 5 షాప్ట్, ఏరియా వర్క్‌షాప్, కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం హెడ్డాఫీస్, ప్రధాన ఆస్పత్రిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 5 షాప్ట్‌లో కార్మికులతో మాట్లాడుతూ కార్మికుల కష్టాలు తెలుసునని, సింగరేణి ప్రైవేట్‌పరం కాకుండా ఉండాలంటే పార్లమెంట్‌కు తనను పంపించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ గెలిస్తే సింగరేణి ప్రైవేట్‌పరం కావడం ఖాయమన్నారు. సింగరేణి అంటేనే తెలంగాణ అని, సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఎంపీలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్న కేంద్రాన్ని బీఆర్ఎస్ ఎంపీలు నిలదీస్తారన్నారు. సంస్థ వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మికులు, అధికారులు, సిబ్బందిని ప్రత్యక్షంగా కలిసి కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగి, సీపీఐ, ఏఐటీయూసీ నాయకుడు బందెల నర్సయ్యను పరామర్శించారు. ఈ ప్రచారంలో నామా వెంట బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణ, వనమా రాఘవ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదావత్ శాంతి, వైస్ చైర్మన్ దామోదర్, టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కూసన వీరభద్రం, తొగరు రాజశేఖర్, మోరె భాస్కర్, సంకుబాపన అనుదీప్, కనుకుంట్ల శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, అన్వర్‌పాషా, నవతన్ పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి

- భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, మే 7 (నమస్తే తెలంగాణ) : జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక ఆల తెలిపారు. జిల్లాకు కేటాయించిన 344 బ్యాలెట్ యూనిట్లకు రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఎలక్షన్ సెల్ దారా ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ రంగా ప్రసాద్, ఎన్ఐసీ సుశీల్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, బీజేపీ నుంచి సోముల రమేశ్, బీఎస్పీ నుంచి ఆనందరావు, సీపీఎం నుంచి సత్యనారాయణ పాల్గొన్నారు.

100 రోజుల్లోనే.. పంటలెండినయ్.. కారుచీకట్లు కమ్మినయ్

- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- కేసీఆర్‌కు అత్యధిక సీట్లిస్తే కేంద్రంతో పోరాటం చేస్తరు
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రఘునాథపాలెం, మే 7 : కాంగ్రెస్ 100 రోజుల పాలనలో నీళ్లు లేక పంటలు ఎండినయ్.. కరెంటు లేక కారుచీకట్లు కమ్మినయ్ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం రఘునాథపాలెం మండలంలోని కోటపాడు, కోయచలక, రేగులచలక గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై విషం చిమ్మారని, ఈ ఏడాది లక్షల ఎకరాల రైతులకు నీళ్లియ్యక పంటలను ఎండిపెట్టినారని ఆవేదన చెందారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు పోతుందో.. మళ్లీ ఎప్పుడు వస్తుందో కూడా తెలియని పరిస్థితి అన్నారు. గత 10ఏళ్లలో ఇలాంటి దుర్భర పరిస్థితిని ఎప్పుడైనా చూశారా..? అని ఈ సందర్భంగా ప్రజలను అడిగారు. దీనిపై ఉపాధి కూలీలు లేదు అంటూ సమాధానం ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ బీఆర్ఎస్ గెలుపు అనివార్యం కావాలన్నారు. రాష్ట్రంలో చేతకాని ప్రభుత్వం పాలన సాగిస్తోందని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అత్యధిక సీట్లిస్తే కేంద్రంతో పోరాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. గడిచిన వందరోజుల్లో కాంగ్రెస్ సర్కార్ మోసపూరిత వాగ్దానాలతోనే గడిపిందన్నారు. ఇకపై చేస్తుందనే నమ్మకమూ ప్రజలకు లేకపోయిందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్, బీఆర్ఎస్ నాయకులు మద్దినేని వెంకటరమణ, కొంటెము క్కల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు మాదంశెట్టి హరిప్రసాద్, వైస్ ఎంపీపీ గుత్తా రవి, కుతుంబాక నరేశ్, దొంతు సత్యనారాయణ, కుతుంబాక నరేశ్, నున్నా శ్రీనివాసరావు, శివయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌దే

- ఇక్కడి నుంచి నాలుగు సార్లూ మనమే గెలిచాం
- రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లను అందిస్తే కేంద్రాన్ని శాసించే స్థాయికి బీఆర్ఎస్
- కేసీఆర్ బస్సు యాత్రతో భయపడ్డ సీఎం రేవంత్
- రైతు బంధు వేశాడు
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- నల్లగొండలో అట్టహాసంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి నామినేషన్

నల్లగొండలోని లక్ష్మీగార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నల్లగొండ, మే 7 : ఖమ్మం-వరంగల్-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఆవిర్భవించిన నాటి నుంచి నాలుగు సార్లు ఎన్నికలు జరుగగా.. అన్ని సార్లూ బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని, ఈసారి కూడా గులాబీ జెండా ఎగురవేసేందుకు పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎనుగుల రాకేశ్‌రెడ్డి మంగళవారం నల్లగొండలో నామినేషన్ వేశారు. మొదట నల్లగొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులోని లక్ష్మీ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చారు. అనంతరం మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి రాకేశ్‌రెడ్డి ఏఆర్ఓ, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు లక్ష్మీగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తేనే మండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందని, అధికారంలో ఉన్న పార్టీని ఆ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే అవకాశం ఉండదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేండ్లలో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తే.. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ బస్సు యాత్ర మొదలు పెట్టగానే సీఎం రేవంత్‌కు వణుకు మొదలై రైతు బంధు వేయడం మొదలు పెట్టారన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన చోట బీజేపీకి డిపాజిట్ రాలేదని, బీజేపీ గెలిచిన చోట కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని, అప్పుడు ఆ రెండు పార్టీలు పరస్పర సహాయం చేసుకొని ఓట్లు వేయించుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ గెలవగానే కృష్ణానదిని కేఆర్ఎంబీకి అప్పగించారని, బీఆర్ఎస్ పోరుతోనే మళ్లీ అసెంబ్లీలో తీర్మానం చేశారని అన్నారు. గోదావరి నీళ్లను ఇచ్చంపల్లి ద్వారా కావేరిలో కలపడానికి ప్రధాని మోదీ ప్రయత్నం చేస్తున్నాడని, దాంతో కర్ణాటక, తమిళనాడుకు ప్రయోజనం జరిగి తెలంగాణకు తీవ్ర కరువు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆపడం ఒక్క కేసీఆర్ వల్లనే అవుతుందని, ఈ ఎన్నికల్లో 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా మెడలు వంచి గోదావరి నీళ్లను కాపాడుకుంటామని అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సైనికులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి

బీఆర్ఎస్ సైనికులు ఈ నెల 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో, 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగు సార్లు బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారు. మరోసారి మన పార్టీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల యువత చైతన్యం చూపించి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతారు.

-తాతా మధు, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ

గెలిపిస్తే ప్రశ్నించే గొంతుక అవుతా

నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మండలిలో ప్రశ్నించే గొంతుక అయి నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా. ఈ నియోజకవర్గం నుంచి అన్ని సార్లు బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారు. ఈ సారి నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే మండలిలో పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నిస్తా. బీఆర్ఎస్‌లో ఉన్న స్వేచ్ఛ బీజేపీలో ఉండదు. ఆ పార్టీలో నాకు కనీస గౌరవం ఇవ్వలేదు. ఇక్కడ కేసీఆర్ ఎంతో గౌరవంతో టికెట్ ఇచ్చి పోటీ చేయిస్తున్నారు. మార్పు పేరుతో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఆగమాగం చేసింది.

- ఎనుగుల రాకేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి

నల్లగొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష

భద్రాచలం రోడ్ షోలో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కవిత

భద్రాచలం పట్టణంలో రోడ్ షోలో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత

భద్రాచలం, మే 7 : కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని, కేసీఆరే సరైన నాయకుడని మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత అన్నారు. మంగళవారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులతో కలిసి భద్రాచలం పట్టణంలో ఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే మనం అధఃపాతాళానికి పోయినట్లేనని, ఇప్పటికే ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం సతమతమవుతుందన్నారు. ఐదు నెలలు దాటినా వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికే కాంగ్రెస్ పార్టీ అమలుకాని వాగ్దానాలు చేసిందని, ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వారి విధానాలతో విసిగిపోయారన్నారు. ప్రజలంతా ఇప్పుడు బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో మాట్లాడేందుకు మహబూబాబాద్ ఎంపీగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భద్రాచలం బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్‌లు మాట్లాడుతూ అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు అనుమతి ఇవ్వడం లేదని, నీళ్ల ఇవ్వడం చేతకాక లక్షలాది ఎకరాల్లో పొలాలను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. అధికార పార్టీ నాయకులు బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసినా కారు గుర్తుకే ఓటేసి కవి తక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్‌కుమార్, తాండ్ర వెంకట రమణారావు, రేపాక పూర్ణచంద్రరావు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని రోడ్ షోను విజయవంతం చేశారు.

ఉమ్మడి జిల్లాలో ఈదురు గాలుల వర్షం

- గాలులకు రాలిపోయిన మామిడి కాయలు
- ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల పాట్లు
- పర్ణశాలలో ఎగిరిపోయిన షాపులు, ఇళ్ల పైకప్పులు

వేంసూరు : నేలరాలిన మామిడికాయలు

అశ్వారావుపేట : పట్టణంలో కురుస్తున్న వర్షం

పెనుబల్లి : ధాన్యం రాశుల నుంచి నీటిని కాలువ ద్వారా బయటకు తరలిస్తున్న రైతు

ఖమ్మం వ్యవసాయం/వేంసూరు/పెనుబల్లి/ అశ్వారావుపేట/దుమ్ముగూడెం/జూలూరుపాడు/పర్ణశాల, మే 7 : గాలిదుమారంతో కూడిన అకాల వర్షం రైతులకు నష్టాన్ని మిగిల్చింది. చేతికొచ్చిన మామిడి కాయలు నేలరాలగా.. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, శనగ, పొగాకు పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. వేంసూరు మండలంలో గాలుల ప్రభావంతో చెట్లపై ఉన్న మామిడి కాయలు రాలిపోవడంతో రైతులకు తీవ